# సమస్యల 'తోరణం'

- కూర్పు: సుధాకర్ అత్తిలి.

1. ఓ సైనికాధికారి తండ్రి కాబోతున్నాడనే వార్త తెలిసిన కొద్ది కాలానికి అకస్మాత్తుగా యుద్ధానికి పిలుపు వచ్చి, త్వరగా వీలునామా వ్రాయించి యుద్ధానికి సాగిపోయాడు. ఆ వీలునామాను అనుసరించి, అతని ఖాతాలో 28000 డాలర్లు ఉన్నట్లు, ఆ సొమ్మును తన భార్యకు, బిడ్డకు పంచవలసినదని తెలుపుతూ - పుట్టినది అబ్బాయి అయినచో, అతనికి భార్యకు వచ్చిన భాగమునకు రెట్టింపు రావాలని; అదే అమ్మాయి అయినచో, భార్యకు అమ్మాయికి వచ్చిన దానికి రెట్టింపు రావాలని విశదపరచడం జరిగింది. అయితే ఆశ్చర్యాన్ని కలిగిస్తూ వారికి కవలలు (ఒక అమ్మాయి, ఒక అబ్బాయి) జన్మించారు. అయితే ఆ ధనము ఎలా పంచబడింది?
2. రామ్ మరియు శ్యామ్ అనే స్నేహితులు ఒకరికొకరు 36 మైళ్ళ దూరములో నివసిస్తున్నారు. వారిద్దరు మార్గ మధ్యములో కలుసుకోవాలని నిర్ణయించుకుని, ఇద్దరూ గంటకు 6 మైళ్ళ వేగముతో ప్రయాణం చేయడం మొదలుపెట్టారు. రామ్ తనతో పాటు ఒక పావురాన్ని తీసుకుని వచ్చాడు. ఆ పావురము కూడా రామ్‌తో పాటు మొదలుపెట్టి శ్యామ్ వద్దకు వెళ్ళి, తిరిగి రామ్ దగ్గరికి రావడం, మళ్ళీ శ్యామ్ వద్దకి పోవడం ఇలా చేయసాగింది. ప్రయాణం అంతసేపూ పావురం గంటకు 18 మైళ్ళ వేగముతో ఎగిరినచో, రామ్ మరియు శ్యామ్ కలుసుకునేలోగా పావురం ఎంతదూరము ప్రయాణించిందో చెప్పుకోండి? చూద్దాం!
3. ఒకానొక సమయములో ఒక సాధువు ఒక ఎడారి గుండా పోతున్నాడు. అతనిని కొంతమంది థగ్‌లు (ఎడారిలో బాటసారులను దోచుకునే దొంగలు) చుట్టుముట్టి, ఆ సాధువును వారి నాయకునివద్దకు తీసుకొని పోయారు. అపుడు ఆ నాయకుడు ఇలా అన్నాడు "చూడబోతే నీవు ఓ సాధువు వలే కనిపిస్తున్నావు. ఈ తోవన పోయేవారిని చంపడం మాకు సాధారణం. కాని నీ విషయములో నీ తుది శ్వాసను ఎలా వదలదలచుకున్నావో నీవే నిర్ణయించుకునే అవకాశాన్నిస్తున్నాను. అది కాల్చి చంపడమైనా లేదా ఉరితీయడమైనా. నీవే నిర్ణయించుకోవచ్చు. అయితే నీవొక వాక్యమును చెప్పవలెను. అది నిజమైనచో, నిన్ను కాల్చి చంపెదము. తప్పు అయినట్లైన, నిన్ను ఉరి తీయుదుము"ని తెలియజేసెను. "నేడు చీకటి పడినందున, రేపు ఉదయము నిన్ను హాజరుపరిచెదరు. నీ వాక్యమును విన్న పిదప, నిన్ను కాల్చి చంపుటో, ఉరి తీయుటో నిర్ణయించబడున"ని తెలియజేసెను. మరుసటిరోజు ఉదయము ఆ సాధువు తెలివిగా వాక్యమును చెప్పి, తప్పించుకొనెను. అతడు ఏమి చెప్పి తప్పించుకొనెనో చెప్పుకోండి. (పంపినవారు: శ్రీ కృష్ణమూర్తి గూటాల.)

*సమాధానములు పంపుటకు ఆఖరు తేదీ మార్చి 15. మీ సమాధానములు తపాలా ఉత్తరము ద్వారా గాని, ఈ-మెయిలు ద్వారా గాని ఈ క్రింది చిరునామాకు పంపవచ్చు.*

Mailing Address: **Editor, Sanghamitra, 12450 Lyric Ct. Saint Louis, MO 63146.**
**e-mail : susri@sanghamitra.org**